## క్లుప్తంగా

### నేడు కార్యకర్తల సమావేశం

వీరపునాయునిపల్లె : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న కార్యకర్తల సమావేశంలో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొంటారని మండల కన్వీనర్ మరియు మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


కళాజాత ప్రదర్శనలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి

చెన్నూరు : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శుక్రవారం కొండపేటలో పోలీసు కళాజాత బృందం ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేశారు. కార్యక్రమంలో కళాజాత ఇన్‌చార్జి నరసరామ్ బృందంతోపాటు చెన్నూరు పోలీసు సిబ్బంది, కొండపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు

పులివెందుల టౌన్ : వైఎస్సార్‌సీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని.. ఈ మేలును అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని జేసీఎస్ మున్సిపల్ ఇన్‌చార్జి చంద్రమౌళి సూచించారు. శుక్రవారం స్థానిక అంకాలమ్మ గుడి సచివాలయ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి దిశగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. మీ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతోపాటు ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొండప్రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమలేష్ పాల్గొన్నారు.

### గంగమ్మ గుడికి భూమి పూజ

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని కర్పుకుంటపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ గుడికి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### హైస్కూల్ తనిఖీ

వల్లూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కడప డివిజన్ డిప్యూటీ డీఈవో రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న రోజు వారీ పరీక్షలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో లిల్లెమ్మ, హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

వల్లూరు : మండలంలోని మాచిరెడ్డిపల్లెలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

ఎర్రగుంట్ల : పట్టణం పరిధిలోని సుందరయ్య కాలనీలోని పద్మావతిపురంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామివారి కల్యాణంను వైభవంగా నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

### దరఖాస్తుల ఆహ్వానం

లింగాల : మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న బీఆర్ అంబేడ్కర్ ప్రతిభా కళాశాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ఇంగ్లీషు మీడియం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రామచంద్రన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అర్హులైన బాలికలు ఈనెల 24వ తేదీవరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చునని.. మరిన్ని వివరాలకు 8008285123, 9550342324 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

### పోరాడే వారినే చట్టసభలకు పంపండి

కమలాపురం : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తులనే చట్టసభలకు పంపాలని ఏపీటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఓబులేసు తెలిపారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు, పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి, గ్రాడుయేట్స్ అభ్యర్థి పోతుల నాగరాజులను ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలి

**జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి**


మాట్లాడుతున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కమలాపురం : ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించాలంటే కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పరీక్షలకు ఏవిధంగా ప్రిపేర్ కావాలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని విధించుకోవాలని, లక్ష్య సాధనకు ఆత్మ విశ్వాసంతో ప్రయత్నం చేయాలన్నారు. పరీక్షలు పూర్తి అయ్యే వరకు కోపతాపాలకు తావివ్వకుండా, మనసును అదుపులో పెట్టుకుని చదవాలన్నారు. అపుడే చదివినవి బాగా గుర్తు ఉంటాయన్నారు. ఒక్కసారి తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గుర్తు చేసుకోవాలన్నారు. వారి కష్టాన్ని దూరం చేయాలంటే మీతోనే సాధ్యమన్నారు. కష్టపడి కాకుండా... ఇష్టపడి చదవాలన్నారు. పుస్తకాల్లో ఉన్నవి మాత్రమే చదివితే సరిపోదని, సమాజాన్ని కూడా చదవాలన్నారు. అపుడే మీరనుకున్నది సాధిస్తారన్నారు. ఎంఈఓ జాఫర్ సాదిక్, గురుకులం ప్రిన్సిపల్ తులసమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చక్రాయపేట : ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ఒక్క మారు గుర్తుకు తెచ్చుకుని ఇష్టంతో చదివితే మంచి ప్రయోజకులు అవుతారని సర్వశిక్ష అభియాన్ ప్రాజక్టు అధికారి ప్రభాకరరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని నాగలగుట్టపల్లె, మహదేవపల్లె, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు కూడా ప్రణాళికా బద్ధంగా ప్రభుత్వ ఆశయాలకు అణుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రనాయక్, ఎస్ఎస్ఏ ప్రాజక్టు సహాయ ప్లానింగ్ అధికారి రజనీకాంత్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : సమాజంలో విద్యకు మించిన ఆస్తి మరొకటిలేదని జిల్లా సర్వశిక్ష పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సంగమేశ్వర ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజం మరింత పురోగతి చెందాలన్నా కుటుంబాల్లో పేదరికం పోవాలన్నా కుటుంబాల్లో సఖ్యత ఉండాలన్నా చదువు ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు.

కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జాఫర్ సాధిక్, మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబాషిణి, రామస్వామిరెడ్డి, సునీత, మురళీకృష్ణ, క్రిష్ణ నాగప్రసాద్, సోమిరెడ్డి, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# కమనీయం.. సీతారాముల కల్యాణం


కల్యాణ ఘట్టాన్ని తిలకిస్తున్న భక్తులు

కమలాపురం : మండల పరిధిలోని సి.గోపులాపురంలో వెలసిన పరివార దేవతా సమేత పట్టాభిరామచంద్రస్వామి వారి కల్యాణం శుక్రవారం కమనీయంగా జరిగింది. ఆలయ పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవరంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యావాచనము, పంచామృత అభిషేకం, కుంకుమార్చన, శాంతి హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు అమ్మవారికి మాంగల్యధారణ చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం నిర్వహించిన బండలాగుడు పోటీలలో వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన నారంగారి తారకరెడ్డి ఎద్దు అత్యధికంగా4007 అడుగులు రాతి దూలాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. అలాగే ఖాదర్‌ఖాన్ కొట్టాలుకు చెందిన బావశ్రీ ఎద్దు 3982 అడుగులతో ద్వితీయ స్థానంలో, దువ్వూరుకు చెందిన వేఘనాథరెడ్డి ఎద్దు 3750అడుగులతో తృతీయ స్థానంలో, ప్రొద్దుటూరు మండలం నాగాయపల్లెకు చెందిన రామాంజులరెడ్డి ఎద్దు 3615 అడుగులతో నాల్గవ స్థానంలో, నాగాయపల్లెకు చెందిన మూలే వేమారెడ్డి ఎద్దు 3603 అడుగులతో ఐదవస్థానంలో నిలిచాయి. వారికి వరుసగా రూ.25వేలు, రూ.20,016, రూ.15వేలు, రూ.10,116, రూ.5,016 నగదు బహుమతులు నిర్వాహకులు అందజేశారు.

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరులో విశాలక్ష్మి సమేత విశ్వేశ్వరుని ఆలయ పంచమ వార్షికోత్సవం ప్రధాన అర్చకుడు సిద్దవటం ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన రామిరెడ్డి శ్రీవాణి, శిధర్‌రెడ్డి దంపతులు ఉభవదారులుగా కూర్చుని కల్యాణం జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే ఎస్.పాలగిరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన అవదూత కాశిరెడ్డి నాయన ఆలయంలో ఏకాదశి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### చెన్నూరులో రేపు వాహనాల వేలం

చెన్నూరు : స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో జప్తు చేసిన వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు పోలీసుస్టేషన్ ఆవరణలో తహసీల్దార్ సమక్షంలో నిర్వహిస్తారన్నారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలన్నారు.

# రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ గుండె జబ్బు నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ హరిత సరిగా నిద్ర లేకపోవడం, ముందులాగా పని చేయలేకపోవడం, తలనొప్పి, ఆందోళనగా ఉండటం, టెన్షన్, దడ, చమటలు పట్టడం, భయంగా ఉండటం, ఆలోచనలు అదుపులో లేకపోవడం తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# నాణ్యమైన శనగలు కొనుగోలు చేయాలి


రైతులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ కిషోర్

పెద్దముడియం : కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిభంధనలు పాటిస్తూ రైతుల నుంచి నాణ్యమైన శనగలను కొనుగోలు చేయాలని శనగల సేకరణ స్పెషల్ ఆఫీసర్ కిషోర్ తెలిపారు. శుక్రవారం ఆయన మార్కెఫెడ్ డీఎం నరసింహ్మారెడ్డితో కలసి పెద్దపసుపుల గ్రామంలోని కొనుగోలు సెంటర్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎకరాకు ఎన్ని బస్తాలు దిగుబడి వచ్చింది, ఎంత ఖర్చు వచ్చింది, కొనుగోలు సెంటర్‌లో బస్తాకు ఎంత తూకం వేస్తున్నారు, కూలీలకు ఎంత డబ్బులు చెల్లిస్తున్నారు అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు పది నుంచి పదిహేను రోజుల్లో తమ ఆధార్ లింక్ అకౌంట్లలో డబ్బులు జమ చేయబడునని తెలిపారు.

**మద్దతు ధరతో రైతులకు ప్రయోజనం**

రాష్ట్ర ప్రభుత్వం మార్కెఫెడ్-నాఫెడ్ ఆధ్వర్యంలో బుడ్డ శనగ కనీస మద్దతు ధర కల్పిస్తుండటం వలన రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయనతో రైతులు మాట్లాడుతూ ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని ప్రభుత్వం ఎకరాకు కేవలం 5 క్వింటాళ్ల కొనుగోలుకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. ఎకరాకు 8 క్వింటాళ్ల వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయనకు తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేదానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఓబులేసు పాల్గొన్నారు.

# యువగళంతో టీడీపీకి మంగళమే


మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు నరేన్ రామాంజులరెడ్డి

కడప కార్పొరేషన్: నారా లోకేష్ 'యువగళం'.. తెలుగుదేశం పార్టీకి మంగళం పాడేలా ఉందని చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాదయాత్రలో లోకేష్ అసత్యాలన్నీ పోగేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పైన, ప్రభుత్వం పైన బురదజల్లుతున్నారన్నారు. దివంగత వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ, భరోసా ఇస్తూ ముందుకు సాగారన్నారు. 30రోజుల లోకేష్ పాదయాత్రలో దూషణలు తప్పా మరేం లేవన్నారు. వ్యవసాయం దండగ అని, విద్యుత్ చార్జీలు తగ్గించమన్నందుకు బషీర్‌బాగ్‌లో కాల్చి చంపిన వారు నేడు రైతుల గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. డ్వాక్రా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, వైఎస్సార్ చేయూత పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సోనియాను ఎదిరించిన ధీరుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయనకు భయం రుచి చూపిస్తానని లోకేష్ ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలుకుతున్నాడని ఎద్దేవా చేశారు.

# ఆడపిల్లలను రక్షించుకుందాం


పులివెందులలో మానవహారంగా ఏర్పడిన వైద్య, ఆరోగ్య సిబ్బంది



కడపలో స్ట్రీట్ వాక్ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు

పులివెందుల రూరల్ : ఆడపిల్లలను రక్షించుకుందాం.. సృష్టిని కాపాడుదామని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు. శుక్రవారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పాత బస్టాండువరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్య, ఆరోగ్య సిబ్బంది లింగ నిర్ధారణ, భ్రూణహత్యలు చట్టరీత్యా నేరం, ఆడపిల్లలను ఎదగనిద్దాం.. ఆడపిల్లను చదివిద్దాం లాంటి నినాదాలు చేశారు. అనంతరం పాత బస్టాండు వద్ద వారు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు లోకేష్, సతీష్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, బాషా, ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప రూరల్ : ఆడపిల్లల సంరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆడపిల్లల సంరక్షణ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పటిష్టంగా అమలు పరచడంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 8 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందులో భాగంగా శుక్రవారం రిజిస్టర్ చేయించుకోని స్కానింగ్ సెంటర్లను గుర్తించడానికి డాక్టర్స్ ప్రాక్టీస్ చేస్తున్న ప్రాంతాలలో స్ట్రీట్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ నాగరాజు మాట్లాడుతూ జిల్లా అంతటా టీముల వారీగా ఏర్పడి స్ట్రీట్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు. రిజిష్టర్ చేయించుకోని స్కానింగ్ సెంటర్లపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ, డీఐఓ డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ ఎ.ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎంవీ చంద్రారెడ్డి, సునీల్‌కుమార్, ఆ శాఖ సిబ్బంది కుమారి, వెంగల్‌రెడ్డి, నవనీతమ్మ, మహబూబ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్యాన్ని పూర్తి చేయండి


మాట్లాడుతున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

ఎర్రగుంట్ల : జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను అనుకున్న సమయానికి పూర్తిచేయాల్సిన బాధ్యత మనపై ఉందని తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. నోడల్ అధికారులు నిత్యం సమీక్ష చేస్తూ కాంట్రాక్టర్లతో పనులు చేయించుకోవాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ ప్రకారం మీకిచ్చిన టార్గెట్‌ను సెక్రటరీ పూర్తి చేయాలని సూచించారు. పీబీఎల్‌కు కడ్డీలు, సిమెంట్ ఇవ్వకపోతే పనులు ఏవిధంగా జరుగుతాయని హౌసింగ్ ఏఈ రవికుమార్‌ను కాంట్రాక్టర్లు ప్రశ్నించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థి దశ ఎంతో కీలకం

పులివెందుల టౌన్ : జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని.. మనలోని చెడును తొలగించి మంచిని ఎంచుకోవాలని ప్రముఖ వ్యాఖ్యాత శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థినులకు 'జీవితంలో మానసిక ఒత్తిడిని జయించడం ఎలా' అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మంచి భవిష్యత్తు కల్పించాలి

జమ్మలమడుగు : దివ్యాంగుల పిల్లలకు తల్లిదండ్రులు మంచి భవిష్యత్తు కల్పించాలని ఎంఈఓ క్రిష్టఫర్, ఎంపీడీఓ అరుంధతి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత పాఠశాలలో చదువుకుంటున్న దివ్యాంగులకు వీల్ చైర్లు, వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం భవిత పాఠశాలను నెలకొల్పి పిల్లలు వారి పనులు వారు చేసుకునేవిధంగా అవగాహనతోపాటు విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం పిల్లలకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ శిక్షణ తరగతుల పరిశీలన


మాట్లాడుతున్న అధికారిణి దీప్తి

పులివెందుల రూరల్ : పట్టణంలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న సోలార్ ఇంజనీరింగ్ శిక్షణ తరగతులను, ప్రాక్టికల్ ల్యాబ్ సౌకర్యాలను శుక్రవారం రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పెంచల్ ప్రసాద్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి దీప్తిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ట్రైనీలతో శిక్షణ జరిగే విధానం, శిక్షణ తర్వాత ఉపాధి అవకాశాల గురించి వారికి వివరించారు. అంతేకాకుండా డ్రోన్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాక్ ఇన్‌చార్జి చెన్నకేశవులు, న్యాక్ సిబ్బంది ఉదయ్‌కుమార్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సిబ్బంది దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడేను తప్పని సరిగా పాటించాలి


లార్వాను పరిశీలిస్తున్న అధికారి నాగరాజు

వల్లూరు : ప్రతి కుటుంబం వారంలో ఒక రోజు తప్పని సరిగా డ్రైడేగా పాటించడం వలన లార్వాల పెరుగుదలను నిరోధించి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని థెరిసానగర్‌లో శుక్రవారం ఆయన పర్యటించి గ్రామంలో జరుగుతున్న లార్వా సర్వేను పరిశీలించారు. గ్రామంలోని ప్రజలతో వారి ఆరోగ్య పరిస్థితులను గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఫణీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి


మైలవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : వైఎస్సార్‌సీపీ బలపరిచే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి శుక్రవారం మైలవరంలో కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ చాపాల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభల్లో చర్చించేటందుకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తు న్న ఎం.వి.రామచంద్రారెడ్డిని గెలిపించాలని కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలత కోరా రు. శుక్రవారం స్థానిక ముద్దనూరు రోడ్డులో ఉన్న నా నుబాల కల్యాణ మండపంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠ శాలల, కాలేజీల అధ్యాపక, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయులతోపాటు అధ్యాపకులు మొదటి ప్రాధన్యత ఓటు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ బైరె డ్డి రవీంద్రారెడ్డి, సాయిపరమేశ్వర కాలేజీ కరస్పాండెంట్ పాల నాగేశ్వరరెడ్డి, రాఘవేంద్రరామిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలంటు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పట్టణంలోని 1, 2, 20 వార్డులలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డితో కలసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలో మూడు బూతులను ఏర్పాటు చేశారని పట్ట భద్రులు, ఉపాధ్యాయులందరూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయ న కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని బలపరచాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. శుక్రవారం స్థానిక గండి రోడ్డు, శ్రీరామ నగర్, కళాశాల రోడ్డు, పిల్లస్వామి గుట్ట ప్రాంతాలలో వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బ్రహ్మయ్య, కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, కో ఆప్షన్ సభ్యుడు అస్సానయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు రవి శంకర్‌గౌడ్, నరసింహ గౌడ్, సురేంద్ర, సునీల్, షుకూర్, అంజి, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

తొండూరు : ఈనెల 13వ తేదీన జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని అగడూరు, గంగాదేవిపల్లె, ఊడవగండ్ల గ్రామాలలో ఆయన మాజీ ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శశికాంత్‌రెడ్డిలతో కలిసి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శంకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి షఫి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మైసూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేట : ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ నేతలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్యలు నెరుసుపల్లె, మారెళ్లమడక గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్ నరసింహులు, పార్టీనేతలు రామాంజులరెడ్డి, శ్రీరామమూర్తి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని పట్టభద్రులందరూ బలపరచాలని మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కె ట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కసనూరు, ముసల్‌రెడ్డిపల్లె, నంద్యాలంపల్లె, పైడిపాలెం, చవ్వారిపల్లె, వై.కొత్తపల్లె గ్రామాల్లో వారు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలలో వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బీఎస్ బ్రహ్మానందరెడ్డి, హరినాథరెడ్డి, సి.వి.నారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు పంచాయతీల్లో ప్రచారం చేట్టారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.